నేటి దినపత్రిక
# సూర్య

గురువారం
18 జనవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా







# చట్టసభలకు సామాన్యుడు దూరమేనా..!?

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

రాజకీయం.. వినటానికి, కనటానికి చాలా సొప్టుగా ఉంటుంది. దాని లోతుల్లోకి వెళితే ధనవంతులకు 'కవచం'లా కన్నిస్తుంది.ఆధునిక రాజకీయ వ్యవస్థలో ధనవంతులే రాజకీయాలను శాసించే పరిస్థితి ఉందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.స్వాతంత్రం సిద్దించిన దగ్గర నుంచి నేటి వరకు పార్టీలకు పల్లకిమోసే బోయిలుగా ఉన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా రాజకీయంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపధ్యంలో సామాన్యుడి వస్తున్న రాజకీయ మార్పులకు అనుగుణంగా పార్టీలు తమ స్టాండును మార్చుకుంటున్నాయి. దీంతో బీసిలకు స్థానిక పీఠంపై 50 రిజర్వేషన్‌ను ఇచ్చి పదవులను కట్టబెడుతున్నారు. 2021 లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 50 శాతానికి **మిగతా 3వ పేజీలో**

- డబ్బే ప్రధానంగా అభ్యర్థులను వెతుకుతున్న పార్టీలు
- స్థానిక పీఠానికే పరిమితమైన సామాన్యుడు
- స్థానిక పీఠంలో 50 శాతం ఇచ్చామంటూ పార్టీల ముక్తాయింపు
- 2024 ఎన్నికల్లో బీసిలకు 50 శాతం ప్రాతినిధ్యం ఉంటుందా..?
- విప్లవాత్మక మార్పులు వస్తున్న నేపధ్యంలో నిశితంగా గమనం
- అవకాశాలను అందిపుచ్చుకో వాలనుకుంటున్న 'బీసి' యువత



## అంతర్జాతీయ ప్రమాణాలతో
# కే-రిడ్జ్ పాఠశాల

## మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్యానాయుడు

**నరసరావుపేట మేజర్ న్యూస్**

పిల్లల్లో మొబైల్, టి.వి వాడకం తగ్గించి సృజనాత్మకత పెంచేలా కృషి చేయాలని మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్యానాయుడు అన్నారు. బుధవారం నరసరావుపేట గుంటూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కే-బ్రిడ్జ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ అనతరం మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్యానాయుడు మాట్లాడుతూ గుడి ఎంత ప్రవిత్రమైనదో బడి కూడా అంటే ప్రవిత్రమైనదని, గుడిలో దైవత్వం ఉంటె బడిలో దైవ సమానులైన గురువులు పిల్లలకు జ్ఞానాన్ని అందిస్తారన్నారు. కే-బ్రిడ్జ ఇంటర్నేషనల్ పాటశాల సి.బి.యస్.సిలబస్‌తో ఏర్పాటు చేసిన వెంకట రావు కృషి అభినందనీయ మన్నారు. విద్యార్థినీ, విద్యార్దులు టి.వి. మరియు మొబైల్ వినియోగాన్ని అవసరం మేరకు ఉపయోగించుకోవాలని, మితి మీరి వినియోగం వల్ల జడత్వం ఏర్పడుతుందన్నారు. గురువులు విద్యార్థిని, విద్యార్దులలో సృజనాత్మకతను పెంచాలాన్నారు. ప్రాపించిక పరిజ్ఞానాన్ని అందించేలా తల్లి తండ్రులు కృషి చేయాలన్నారు. నూతన విద్యా విధానం తో పాటు మూలాలు తెలియచేయలన్నారు. ఇంట్లో మాతృ భాష అలవాటు చేయాలన్నారు. ఈ సందర్బంగా ఆయన కౌశల్యా సుప్రజా రామా అనే పద్యానికి అర్ధం వివరించారు. మాతృ భాష కళ్ళు వంటివని, బాష నేర్చుకోవాలి, తరువాత విషయ పరిజ్ఞానం అవసరమన్నారు. తొలుత మాతృ భాష, తదుపరి బ్రదర్ భాష అనంతరం పరభాష అలవరచుకోవాలన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మాజీ సి.జే కూడా మాతృ భాషలో చదివిన వారే అని తెలిపారి. పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు, వార సత్వ సంపదను **మిగతా 3వ పేజీలో**






# అంగన్వాడీలకు కొన్ని ప్రయోజనాలు

## -జీవో నెంబర్ 44 ,47 లు జారీ

**నరసరావుపేట మేజర్ న్యూస్**

ఏపీలో అంగన్వాడీలు కనీస వేతన చట్టం రూ .26,000 అమలు చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మిక సంఘ నేతలతో ప్రభుత్వం జరిపిన పాలు తపాలా చర్చల ఫలితంగా ప్రధాన డిమాండ్ పరిష్కరించకుండా ప్రభుత్వం కొన్ని సమస్యలను పరిష్కరించింది. దీనికి సంబంధించి జీవో నెంబర్ 44ను జారీ చేసింది. అంగన్వాడి సహాయకులకు కార్యకర్తలుగా పదోన్నతి కల్పించేందుకు వయోపరిమితిని 45 ఏళ్ళ నుండి 50 ఏళ్ళకు పెంచింది. అంగన్వాడి కార్యకర్తలకు నెలకు ఒక సారి టి.ఎ, డి.ఎ మరియు అంగన్ వాడి సహాయకులకు ద్వైమాసిక టి.ఎ. డి.ఎ క్లెయిమ్ చేయడానికి అనుమతి కల్పించింది. అంగన్వాడి కార్యకర్తలకు మరియు సహాయకుల పదవి విరమణ వయస్సును 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరములుగా నిర్ణయించారు. సేవా ముగింపు ప్రయోజనం కార్యకర్తలకు రూ.1,00,000గా మరియు సహాయకులకు రూ.40,000గా పెంచుతూ జీవో నెంబర్ 47 ని జారీ చేసింది.


**-ఎస్మా చట్టం ప్రయోగం**

అంగన్వాడీలకు కొన్ని ప్రయోజనాలను చేకూరుస్తూ సమ్మెపై ఉక్కు పాదం మోపేలా ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. దీనికి సంబంధించి జీవో నెంబర్ 2 ను జారీ చేసింది. అత్యవసర సేవలకు ఆటంకం కలిగించకూడదు అనే నిబంధన ప్రకారం సర్వీసులను ఎసెన్షియల్ సర్వీసు గా గుర్తించి ఎస్మా పరిధిలోనికి ఎస్మా చట్టం పరిధిలోకి తీసుకొచ్చింది.దీనిని అనుసరించి అంగన్వాడీలు విధులకు హాజరుకాని వారికి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో పల్నాడు జిల్లాలో ఇప్పటివరకు 708 మంది అంగన్వాడి కార్యకర్తలు, 704 మంది అంగన్వాడి **మిగతా 3వ పేజీలో**

# 8 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం...?

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ముక్కు పచ్చలారని 8 ఏళ్ల మైనర్ బాలికపై ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపణలు వెళ్ళు వెత్యాయి. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం తనకు బాగా జలుబు చేసిందని ఆ ఉపాధ్యాయునికి చెప్పగా నా ఉపాధ్యాయుడు తన వద్ద జలుబు ఇంజక్షన్లు ఉన్నాయని మాయమాటలు చెప్పే కారులో అదే గ్రామంలోని ఉపాధ్యాయుడు ఉండే ఇంటికి తీసుకువెళ్ళి ఒక గదిలో మత్తు ఇంజక్షన్లు చేసి వి వస్త్రను చేసి అత్యాచారం చేసినట్టు బాధితురాలు తెలిపింది. గత కొన్ని రోజులుగా ఈ సంఘటన జరిగిన నేపథ్యంలో బాధితురాలికి మలవిసర్జన సరిగ్గా లేకపోవడంతో అనారోగ్య సమస్యలు ఏమైనా తలత్యాయేమోనని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకువెళ్లారు.అక్కడ వైద్యులు బాధితురాలని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించడంతో పెద్ద ఆసుపత్రికి తీసుకువచ్చారు. అయితే బాధితురాలి ఆరోగ్య సమస్యను పరిశీలించిన వైద్యులు బాలికపై అత్యాచారం జరిగినట్లు గ్రహించినట్లు ఈ విషయాన్ని బాలిక బంధువులకు

- బ్రాహ్మణపల్లిలో బాలిక బంధువుల ఆందోళన స్తంభించిన ట్రాఫిక్



చెప్పినట్లు తెలిపింది. అయితే అత్యాచారానికి ఒడిగట్టిన ఉపాధ్యాయుడు మూడు రోజులపాటు బాలికను తన సొంత కారులో ఇంటికి తీసుకువెళ్లి మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసినట్లు బాలిక తెలిపింది. కాదా ఈ సంఘటనలో అదే పాఠశాలలో విద్యనభ్యసించే మరో బాలుడు కూడా ఉన్నాడని ఆ బాలుడు ఉపాధ్యాయునికే సహకరించినట్లు బాధిత బాలిక ఆరోపించింది. తనపై జరిగిన అత్యాచార విషయాన్ని వేరే ఎవరికైనా చెప్తే చంపేస్తానని ఆ ఉపాధ్యాయుడు తనను బెదిరించినట్లు బాధితురాలు పేర్కొంది. ఈ విషయంపై ఇప్పటికే విద్యాశాఖ అధికారుల దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలకి న్యాయం జరిగేంతవరకు పోరాట సాగిస్తామని బాలిక బంధువులు బుధవారం బ్రాహ్మణపల్లి సమీపంలోని అద్దంకి నార్కెట్ పల్లి రోడ్డుపై ఆందోళన చేశారు. గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది.

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన

# జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి





గుంటూరు, మేజర్‌న్యూస్

ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎస్ఎస్ఆర్ 2024 లో జనవరి 9 నాటికి అందిన అన్ని క్లైయిమ్స్ లను జనవరి 12వ తేదీ నాటికి సక్రమంగా పరిష్కరించి, వాటిని ఆన్లైన్ లో అప్లోడ్ చేసి జనవరి 22 నాటికి తుది జాబితా ప్రచురణకు సిద్ధం చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ , జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు తో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డా. తాతా సేవా కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరత నగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జ్ ) , భారతీయ జనతా పార్టీ తరుపున రాచుమల్లు భాస్కర రావు ( జిల్లా జనరల్ సెక్రెటరీ), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరుపున బిళ్ళా సునీల్ ( జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఆఫీస్ ఇన్చార్జి) , తెలుగుదేశం పార్టీ తరుపున కంచర్ల శివరామయ్య ( కార్యలయ సెక్రటరీ ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున అత్తోట జోసఫ్ కుమార్ ( రాష్ట్ర సెక్రటరీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్-ఎస్ఆర్ 2024 లో భాగంగా ఓటర్ల జాబితా లోని జంక్ క్యారక్టర్లు పూర్తిగా తొలగించటం జరిగిందని, పది మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న ఇళ్ళను పరిశీలించి చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో పీడబ్ల్యుడీ ఓటర్లును మార్కింగ్ చేయటం జరిగిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. జిల్లాలో తప్పులకు అవకాశం లేని ఓటర్ల జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యం, అధికారులు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకు న్నారన్నారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ. రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీఖర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, తహశీల్దారు శ్రీకాంత్, డిప్యూటీ కమిషనరు బి శ్రీనివాసులు పాల్గొన్నారు.


## తురకపాలెం దేవాలయంలో... ప్రత్యేక పూజలు నిర్వహించిన "కన్నా"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, ముప్పాళ్ల మండలం, తురకపాలెం లోని పునీత అంతోని వారి దేవాలయం మహోత్సవానికి గ్రామ నాయకులు, గ్రామస్తులు కోరిక మేరకు మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. పాస్టర్ల ప్రేయర్ తదానంతరం ముగ్గులు ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ల మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరావు, పల్నాడు జిల్లా పార్లమెంటు తెలుగు యువత మల్లవరపు కిషోర్, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేశం కార్యకర్తలపై దాడి చేసిన వైసీపీ గూండాలు కన్నా ఆరోపణ




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్

సత్తెనపల్లి నియోజకవర్గం, ముప్పాళ్ల మండలం, మాదల గ్రామం లోని ఆటో పాయింట్ వద్ద కాపు కాసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన గుండాలు కొంతమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడి చేసారు. ఇటీవల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లో చేరారనే కక్షతో కార్యకర్తలపై దాడి చేసారు. ఈ ఘటన లో జవంగుల రవికిరణ్ తీవ్రంగా గాయపడ్డారు. మాజీ మంత్రి వర్యులు కన్నా లక్ష్మీ నారాయణ సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి వారిని, పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన డాక్టర్లను కోరారు. ఈ ఘటన పై, " కన్నా" మాట్లాడుతూ.. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. పోలీసు వ్యవస్థ ఇంత దౌర్జన్యం జరుగుతున్న ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రౌడీ రాజ్యం నడుస్తుందని, త్వరలోనే ఈ చర్యలకు పాల్పడిన వారిని శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ముప్పాళ్ల మండల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరావు, రూరల్ మండల అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "షర్మిల" నియామకం పట్ల హర్షం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి మహిళ అధ్యక్షు రాలుగా షర్మిలను, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ద్వారా నియమితులైనందుకు సత్తెనపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకొని క్షేత్రస్థాయిలో కార్యకర్తలతోనూ, నాయకులతోనూ కలిసిమెలిసి పార్టీ వృద్ధికి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ షర్మిల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి దగ్గరగా ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వంతో పోరాడుతుందని ఆయన తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం కోసం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అబ్దుల్ రహీం మృతికి సంతాపం మాజీమంత్రి ప్రత్తిపాటి



నాదెండ్ల, మేజర్‌న్యూస్

పట్టణంలోని 11వ వార్డు టిడిపి నాయకులు టింకర్ ఖాదర్ సోదరుడు అబ్దుల్ రహీం ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న వెంటనే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వారి ఇంటికి వెళ్లి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రమణ పలువురు నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# పట్టణంలో వీధి కుక్కల బెడద

- భయాందోళన లో ప్రజలు..
- సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

వీధి కుక్కలు పట్టణంలో స్వైరవిహారం చేస్తున్నాయి. గొందులలో గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడికి పాల్పడుతున్నాయి. కుక్కల దాడిలో గాయపడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కుక్కల బారిన పడి రోజుకు 5 మంది బాధితులు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నా రు. వీరిలో అధికంగా చిన్నపిల్లలే ఉంటున్నారు. కుక్కల సంఖ్య తగ్గించేందుకు సంతాన నిరోధక శస్త్రకిత్స (స్టెరిలైజేషన్స్) చేయడం, వ్యాధి నిరోధక టీకా వేయాలి. కానీ ఎక్కడా వీటిని అమలు చేసిన దాఖలాలు లేవు.కట్టెల ఆడితి సెంటర్ వద్ద గల చికెన్ షాపుల వద్ద చికెన్ షాప్ దగ్గర కోళ్ల వ్యర్థం తినటానికి డజన్ల కొద్ది కుక్కలు అక్కడికి వస్తున్నాయి. అయితే అలాగే అక్కడ చర్చికి వచ్చే భక్తులు కుక్కల బెడదతో భయభ్రాంతులకు గురవుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కల బెడద పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనీ పట్టణ ప్రజలు వాపోతున్నారు.

**వీధి కుక్కల బెడద**

తగ్గించేందుకు వాటికి సంతాన నిరోధక శస్త్రకిత్స (స్టెరిలైజేషన్స్) చేయడం, వ్యాధి నిరోధక టీకా ప్రభుత్వం నిర్ణయం పశు వైద్యశాలలో మాత్రమే వేస్తున్నారు. రాబీస్ టీకా జూలై 6 – 2023 న పట్టణంలో 220 , రూరల్ మండలంలో 60 మొత్తం 280 టీకాలు వేసినామనీ పట్టణా, రూరల్ వెటర్నరీ డాక్టర్లు తెలిపారు. వీధికుక్కల సంఖ్యపై అధికారుల వద్ద సరైన లెక్కల్లేవు. కుక్కలు ఎనిమిది నెలల వయసులోనే సంతానోత్పత్తి శక్తి కలిగి ఉండడం, ఏడాదికి రెండు పర్యాయాలు సంతానోత్పత్తి చేసే అవకాశం ఉండడంతో వీటి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. వెటర్నరీ విభాగం అధికారులు శునకాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంటున్నప్పటికీ ప్రజలకు కుక్క కాట్లు తప్పడం లేదు. కుక్కలకు టీకా వేయడం, సంతాన నిరోధక శస్త్ర చికిత్సచేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నప్పటికీ హాస్పటల్ దాటి టీకాలు వేసేది మా పరిధి కాదని వెటర్నరీ డాక్టర్లు అంటున్నారు. ఫలితంగా ప్రజలు కుక్కకాటుతో రేబిస్ వ్యాధి బారిన పడే అవకాశం ఉన్నాయి.వ్యాక్సిన్ వేయడంతో పాటు వాటి సంఖ్య తెలుసుకునేందుకు శ్రీకారం చుట్టాలి..

**వాహనాల వెంట సైతం..**

చాలా ప్రాంతాల్లో రాత్రి వేళ కుక్కల బెడద అధికంగా ఉంది. వాహనాలపై ప్రయాణించే సమయంలో వెంట పడుతున్నాయి. దీంతో వాహనదారులు కింద పడి గాయాలపాలైన ఘటనలు ఉన్నాయి. రోడ్డుపై పిల్లలు కనిపిస్తే వెంటపడి తరుముతున్నాయి. ఇలాంటి సంఘటనలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## ఏపీలో మరో మూడు రోజులు సంక్రాంతి సెలవులు పొడిగింపు

– పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ ఆదేశం

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సంక్రాంతి నేపథ్యంలో జనవరి 18వరకు పాఠశాలలకు సెలవులు ఇవ్వగా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కోరిక మేరకు మరో మూడు రోజులు సెలవులు పొడిగిస్తూ జనవరి 22న పాఠశాలలు తెరుస్తున్నట్లు పాఠశాల విద్యా శాఖ కమీషనర్ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు.

## మిర్చి లోడు పడి వ్యక్తి మృతి



**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో పోలీస్ స్టేషన్ ఎదురు ప్లాట్ ఫామ్ మీద నిద్రిస్తున్న గుర్రాల బజార్‌కి చెందిన సొప్పవరపు సత్యనారాయణ వయస్సు 45 తండ్రి సోమయ్య (నాదెండ్ల మండలం) అనే వ్యక్తి మీద గుంటూరు నుండి వస్తున్న డీసీఎమ్ వాహనం మిర్చి లోడ్‌తో వస్తున్న వాహనం ఏపీ 39 వి సి 0544 నెంబర్ గల వాహనం రాత్రి సుమారు పదకొండు గంటల టైములో టైర్ పంచర్ కావడం లోడ్ ఒక్కసారిగా ఒరిగి నిదిరిస్తున్న వ్యక్తి మీద పడగానే స్పాట్ లో చనిపోవడం జరిగింది. స్థానిక స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ మార్చురీకి తరలించడం జరిగింది అని ఎస్ఐ రబ్బాని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గురజాల కు తరలించామని తెలిపారు.

## అంగన్వాడీలకు కొన్ని ప్రయోజనాలు

(మొదటి పేజీ తరువాయి)

సహాయకులు విధులకు హాజరయ్యారు. సమ్మె కొనసాగిస్తున్న మిగిలిన అంగనవాడీలు కూడా విధులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విధులకు హాజరు కాని అంగన్వాడీల పై ఎస్మా చట్టం ప్రయోగించడం జరుగుతుందని తెలిపారు.

## ఆరోగ్య ఆంధ్యే సీఎం లక్ష్యం

### మేయర్ కావటి మనోహరనాయుడు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆరోగ్యాంధ్ర సాధనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును గుంటూరు నగరంలోని ఆర్.అగ్రహారం నందు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా,సదరు కార్యక్రమంలో పాల్గొని,ప్రజల కొరకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి,క్యాంపుల యందు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకొని,వైద్య సేవల పై ప్రజలతో మాట్లాడుతున్న గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు గారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గేదెల రమేష్,ఖాజా మొహిద్దీన్,నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పేరు తలిచే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదు

### -పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** "స్మృతివనం" పేరుతో జగన్మోహన్ రెడ్డి మరలా దళిత వర్గాలను మోసం చేయడానికి వస్తున్నాడని మన దళిత సమాజం జాగ్రత్తగా ఉండాలని పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్ అన్నారు.గతంలో కూడా దళితులకు మేనమామను అని చెప్పి 2019లో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత దళితులపై దాడులు, దౌర్జన్యాలు ,మహిళలపై అత్యాచారాలు ప్రతిరోజు నిత్య కృత్యాలుగా మారాయి. కేవలం మాస్ అడిగిన డాక్టర్ సుధాకర్ ని నడిరోడ్డు మీద టెర్రరిస్ట్ కంటే ఘోరంగా పోలీసులతో కొట్టించి హత్య చేపించిన దుర్మార్గుడు ఈ జగన్మోహన్ రెడ్డిని ప్రతి దళితుడు గుర్తు పెట్టుకోవాలని, ముఖ్యంగా దళిత అభివృద్ధికి ప్రధాన కారణమైన ఎస్సీ కార్పొరేషన్ , సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి ఎస్సీల అభివృద్ధికి నిరోధకంగా మారాడు. అంతేకాకుండా 27 రకాల దళిత అభివృద్ధి పథకాలను రద్దు చేసిన నువ్వు



దళితులకు మేనమామ ఎట్లా అవుతావు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు దళిత విద్యార్థులు విదేశాలలో ఉన్నత చదువులు చదువుకోవడానికి దళితుల ఆరాధ్య దైవమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరుమీద "అంబేద్కర్ విదేశీ విద్యా పథకం" ప్రవేశపెట్టిన తర్వాత విదేశాలలో దళిత విద్యార్థులు చదువుకొని ఉద్యోగాలు పొందిన వారు కోకోల్లలు.. కానీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ పేరు మీద ఉన్న అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని తీసివేసి జగన్ పేరు మీద "జగన్ విదేశీ విద్య పథకం"గా మార్చడం దళితులను అవమానించడం కాదా? ప్రపంచంలోనే "నాలెడ్జ్ ఆఫ్ ఐకాన్" గా గుర్తించబడిన అంబేద్కర్ ఎక్కడ, ప్రతిరోజు ఏదో ఒక కోర్టులో హాజరయ్యే జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అని అన్నారు. మీరు ఎన్ని విగ్రహాలు కట్టిన మీరు మా దళితులను, అంబేద్కర్ ను అవమానించిన తీరును ఎప్పటికీ మా దళిత సమాజం మర్చిపోదు మీరు చేసిన దుర్మార్గాలకు ప్రతిఫలం 2024 లో జరిగే ఎలక్షన్లలో తప్పకుండా మా దళితుల యొక్క ఆగ్రహానికి జగన్మోహన్ రెడ్డి మరియు వైసీపీ పార్టీ గురికాక తప్పదని హెచ్చరించారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో కే-రిడ్జ్ పాఠశాల

(మొదటి పేజీ తరువాయి)

తెలియచేయాలన్నారు. విద్యా సంస్థలు వ్యాపార ధోరణి వీడి, అనువైన ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులలో వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. పిల్లలకు ఆట, పాటలతోపాటు శారీక శ్రమ అవసరం అని, అంతేకాకుండా ప్రకృతితో(గాలి, నీరు,వాయువు వంటివి) సాన్నిహిత్యం అలవాటు చేయాలన్నారు. తద్వారా ఉల్లాసంగా ఉంటారన్నారు. పిల్లలకు చరిత్ర తెలిపి వారికి జనరల్ నాలెడ్జి పెంచవలసిన అవసరం ఉందన్నారు. యోగా వంటి ప్రాచీన కళను మన దేశం ద్వారా 175 దాశాలు అమలు చేస్తున్నాయన్నారు. యోగా అనేది మోడీ కి కాదని, అది బాడీకని గుర్తించాలన్నారు. పాశ్చాత్య వ్యామోహం , జంక్ ఫుడ్లు మంచివికాదన్నారు. ఏ ప్రభుత్వాలు అయినా ఉచితంగా ఏది ఇవ్వకూడని, ఒక్క విద్య, వైద్యం తప్ప అని తెలిపారు. ఈ కార్యక్రమములో పాల్గొన్నా పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ పల్నాడు జిల్లా నరసరావుపేట కు మణిహారం కే-బ్రిడ్జి ఇంటర్నేషనల్ పాటశాల అని కొనియాడారు. అవసరమైన సిబ్బందిని స్థానికంగా ఉన్న వారికి అవకాశం ఇవ్వాలని, అర్హత ఉన్నా వారికి విజ్ఞాన్ సంస్థ ద్వారా ఉచితంగా శిక్షణ నిస్తామన్నారు. సువిశాల విస్తీర్ణంలో కే-బ్రిడ్జి ఇంటర్నేషనల్ పాటశాల ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. నాణ్యమైన విద్యను అందించేలా చూడాలన్నారు. మంచి ఉద్దేశ్యం తో ముందుకు వచ్చి కే-బ్రిడ్జి ఇంటర్నేషనల్ పాటశాల నిర్మించడం అభినందనీయమన్నారు. నరసరావుపేట ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో పలువురు ప్రముఖులు, నాయకులు, పాటశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలకు సామాన్యుడు దూరమేనా..!?

(మొదటి పేజీ తరువాయి)

మించి ప్రధాన పార్టీలు అవకాశం కల్పించిన నేపథ్యంలో బీసీలకు కొంత ఊరట లభించిందని చెప్పవచ్చు. అయితే చట్ట సభలకు వీరికి అవకాశం మృగ్యమైన క్రమంలో 2024 ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్య నివ్వాలన్న డిమాండ్ బీసీ యువతలో రోజురోజుకు అధికమవుతోంది. జనాభాలో 60 శాతం బీసీ ఓటర్లు ఉన్న క్రమంలో జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ సీట్లను కేటాయించాలన్న డిమాండ్ చేయాలని బీసీ సంఘాలు గత కొన్నేళ్ళుగా నినదిస్తున్నాయి..

**1983 నుంచి విప్లవాత్మక మార్పులు**

బడుగులకు రాజకీయ ప్రాధాన్యత 1983 నుంచే ప్రారంభమైంది.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాకతో రాజకీయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. పాలన వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకురావాలన్న భావనతో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. అప్పటి వరకు పోటీ చేయలేని పరిస్థితిలో ఉన్న బీసి వర్గాలకు మండల వ్యవస్థలో చోటు కల్పించి రాజకీయ భిక్ష పెట్టారు. బీసిలు కూడా రాజకీయంలో తమ స్థానాన్ని పధిలం చేసుకునే దిశగా అడుగులు వేశారు.ఈ నేపథ్యంలో గత రెండు దశాబ్దాలుగా రాజకీయాలలో వస్తున్న మార్పులు బీలకు రాజకీయ పదవులను దగ్గరకు చేర్చిందని చెప్పవచ్చు. రాజకీయాలు మార్పులు సంతరించుకుంటున్న క్రమంలో బీసీల ప్రాధాన్యత అధికమయింది. రాజకీయ చైతన్యం వస్తున్న క్రమంలో యువత ఆలోచనలో కూడా మార్పులు వచ్చాయి. ఈనేపథ్యంలో చట్ట సభలలో కూడా అధిక భాగం బీసీలు అడుగు పెట్టాలన్న యోచనలో ఉన్నారు.ఇదిలావుండగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో అప్పటి వరకు వంటింటికే పరిమిత మైన మహిళలు రాజకీయ అరంగేట్రం చేశారు. ఎంపిటీసీలు, జెడ్పిటీసిలు, ఎంపిపిలు, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు తదితర పదవులను అలంకరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1031 కోర్టు పరిధిలో కొన్ని ఉండగా, కొన్ని మున్సిపాలిటీ శివారు గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం అయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లాల పునర్విభజన కారణంగా పల్నాడు జిల్లాలో సుమారు 527 గ్రామ పంచాయితీలు వచ్చాయి. వీటిలో 50శాతం బీసీలకు, అదే విధంగా మహిళలకు రిజర్వేషన్ కారణంగా 265 పంచాయితీలు వచ్చాయి. అదే విధంగా 28 ఎంపిపిలు,28 జెడ్పిటీసీలు,8 మున్సిపాలిటీలలో 4 బీసీలకు కేటాయింపు సుమారు 450 ఎంపిటీసీలు,220 మున్సిపల్ కౌన్సిలర్లలో సగం వరకు రిజర్వేషన్ల పుణ్యమా అని పదవులు దక్కాయి.

**డబ్బు ఉన్న వ్యక్తులకే సీటు ఇస్తున్న పార్టీలు:**

బీసీలే పార్టీలకు వెన్నెముక అని చెపుతున్న సందర్భములో పార్టీలు వారిని ఎప్పుడూ పల్లకి మోసే బోయిలుగానే చూస్తున్నారన్న భావన వ్యక్తమవుతోంది.బీసీలకు స్థానిక సంస్థల పదవులు అప్పజెబుతోన్న పార్టీలు చట్ట సభలకు మాత్రం రానివ్వడంలేదన్న వాదన విన్పిస్తుంది. ఆధునిక రాజకీయంలో డబ్బే ప్రధాన భూమిక పోషిస్తున్న తరుణంలో బీసిలకు సీట్లు ఇస్తే సీటు దక్కదన్న భావనలో పార్టీలు ఇతర సామాజిక వర్గాలకు సీట్లను కట్టబెడుతున్నాయి. ఈనేపథ్యంలో బీసిలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న సత్యాన్ని బిసి యువత గుర్తించింది. దీంతో చట్ట సభలకు దామాషా ప్రకారంగా సీట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

**2024లో బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే:**

2019 ఎన్నికల్లో మిగిలిన పార్టీలకంటే అధికంగా బీసిలకు సీట్లిచ్చి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారు. అత్యంత బీదవారిని పార్లమెంటుకు పంపిన ఘనత కూడా జగన్‌కే దక్కుతుంది. అనంతపురం జిల్లా హిందూపురం లోక్‌సభ స్థానానికి చిన్న బీసి సామాజిక వర్గం చెందిన సిఐ గోరంట్ల మాధవ్‌ను ఎంపిక చేసింది. అదే విధంగా అతి సామాన్య మైన ఎస్‌టి కుటుంబానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో పిఈటి టీచరుగా పనిచేస్తున్న గొట్టేటి మాధవి, చిన్న ఫోటో స్టూడియో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న తాటికొండకు చెందిన ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన నందిగం సురేష్‌ను పార్లమెంటుకు పింపిన వైనం బడుగు వర్గాలు జగన్‌కు జేజేలు పలుకాయి. అదే విధంగా పద్రాన పార్టీలైన టిడిపి,ఇతర పార్టీలు కూడా బడుగు వర్గాలు చట్ట సభలకు వెళే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న యువత:**

రాజకీయాలలో వచ్చిని అవకాశాన్ని చేజారకుండా బడుగు వర్గాలకు చెందిన యువత సద్వినియోగం చేసుకుంటుంది.2001 నుంచి ప్రారంభమైన బీసీల రాజకీయ ప్రాధాన్యను 2007లో కూడా సద్వినియోగం చేసుకున్నారు. అదే విధంగా 2013, 2021లోకూడా అదే జోరును కొనసాగించింది. అయితే ఇదంతా స్థానిక సమరంలోనే సాగింది. ఇక నుంచి చట్ట సభలలో తమ వాణిని వినిపించాలన్న లక్ష్యంతో బీసీ యువత పోటీ చేసేందుకు ఉవ్విళ్ళూరుతోంది. ఇప్పటికే అనేక అంశాలలో నాయకత్వ లక్షణాలను చూపిస్తున్న బీసి యువత ఇక చట్ట సభలకు ఎలా వెళ్ళాలన్న కోణంలో నిశితంగా గమనిస్తున్నట్లు తెలుస్తుంది.కాగా రానున్న 2024 ఎన్నికల్లో బీసీలకు దమాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపి సీట్లు ఇవ్వాలన్న డిమాండును పార్టీల ముందుకు తీసుకొచ్చేవి అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

# మైనారిటీ సోదరులపై హత్యాయత్నం

- నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి
- ఓటమి భయంతో వైసీపీ దాడులు
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి: టిడిపి నేతల డిమాండ్

వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలో టిడిపి మైనారిటీ నాయకులపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వైసిపి రౌడీ మూకలపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, జిల్లా పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ లు డిమాండ్ చేశారు. వైసిపి వర్గీయులు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడి స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, షఫీ, అక్బర్ బాషా, బాబావలి లను పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో రాష్ట్ర మైనారిటీ సెల్ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా మస్తాక్ అహ్మద్, అమీర్ ఆలీ మాట్లాడుతూ మాట్లాడుతూ ఓటమి భయంతో వైసిపి రాష్ట్రవ్యాప్తంగా దాడులకు పాల్పడుతుందని ప్రజాక్షేత్రంలో ప్రజలు వైసిపికి బుద్ధి చెప్పటం ఖాయమని అన్నారు. వినకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు టిడిపి మైనారిటీ నాయకుల పై దాడులు చేయించి లొంగ తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి దౌర్జన్యాలు దాడులకు టిడిపి శ్రేణులు భయపడరని స్పష్టం చేశారు. రౌడీ మూకలను పెంచి పోషిస్తూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దౌర్జన్యాలు దాడులకు దిగటం దుర్మార్గమన్నారు. ఇటువంటి దుర్మార్గాలకు కాలం సమాధానం చెప్తుందని అన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు తన రౌడీ మూకలతో టీడీపీ నాయకులపై కర్రలు, రాడ్లు, కత్తులతో దాడి చేయించి హత్యాయత్నానికి పాల్పడ్డారని, తలలు పగిలి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారని అన్నారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విచక్షణారహితంగా దాడులు చేసి హత్యాయత్నానికి పాల్పడిన రౌడీ మూకను ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని వారు ప్రశ్నించారు. దాడి చేసిన దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. వైసిపి ఆదేశిస్తే అందుకు అనుగుణంగా పోలీసులు వ్యవహరించడం బాధాకరమన్నారు. దాడికి పాల్పడిన రౌడీ మూకను అరెస్టు చేయకపోతే పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దుర్మార్గాలకు పాల్పడుతున్నారని ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిడిపి నాయకులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వైసిపి రౌడీ మూకపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. టిడిపి నాయకులపై వైసీపీ రౌడీ మూక చేసిన దాడి వీడియోలను జిల్లా ఎస్పీ, డీఎస్పీలకు పంపడం జరిగిందని చర్యలు ఎందుకు తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. ఓటమి భయంతో తన రాజకీయ స్వార్ధానికై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పచ్చగా ఉన్న పల్లెల్లో చిచ్చు పెడుతున్నారని, పోలీసులు అడ్డుపెట్టుకొని దాడులకు దుర్మార్గాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. టిడిపి నాయకులపై హత్యాయత్నానికి పాల్పడిన వైసిపి రౌడీ మూకాలను 48 గంటల్లో అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వారి వెంట రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి జరీనా బేగం. మరియు రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సౌధాగర్ జానీ భాష. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయుబ్ ఖాన్, లగడపాటి వెంకట్రావు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు మానుకొండ శివప్రసా దరావు, సీనియర్ నాయకులు పీవీ సురేష్ బాబు, వంకాయలపాటి పేరయ్య రొద్ద వీరాం జనేయరెడ్డి గోల్డ్ కరిముల్లా, పత్తి పూర్ణచంద్ర రావు, మీసాల మురళీ కృష్ణ యాదవ్, జరపాల గోవింద నాయక్ మాదినేని ఆంజనేయులు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




## జరుగుమల్లి చిన్నయ్య మృతికి సంతాపం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని 12వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జరుగుమల్లి చిన్నయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రమణ, పలువురు నాయకులు వున్నారు.

## చాంద్ సాహెబ్ మరణం పార్టీకి తీరని లోటు
## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఓల్డ్ గన్నీ యూత్ అధ్యక్షులు షేక్ నాసర్ వలి మామయ్య చాన్ సాహెబ్ మంగళవారం స్వర్గస్తులైనారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఈవిషయం తెలుసుకొని కళామందిర్ సెంటర్ లోని వారి స్వగృహం నందు ఉన్న పార్థీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ చాన్ సాహెబ్ పార్టీ కి ఎంతో కృషి చేశారని అన్నారు.వారివెంట లిషేక్ నాసర్ వలి షేక్ పాఛ్ఛాబుడే , సయ్యద్ హిదాయితుల్లా , షేక్ జిలానీ , షేక్ వలి ,షేక్ సుభానీ , షేక్ ఖాదర్ వలి ,తాజ్ లి తదితరులున్నారు.

# నేతాజీ విగ్రహం వద్ద అంగన్వాడీల నిరసన



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

స్థానిక శాఖ గ్రంధాలయం వద్ద అంగ న్వాడీలు చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు బుధవారం నాటికి 37వ రోజు కి చేరాయి.ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద తమ నిరసన కార్యక్రమాలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పేరు బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్నా అంగన్వాడీల న్యాయమైన కోరికలను వెంటనే తీ ర్చాలన్నారు. అంగన్వాడీలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.బోస్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం జరిపి అనంతరం దీక్ష శిబిరం వద్ద దీక్ష కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కెవి పిఎస్ సహాయ కార్యదర్శి ఎం.విల్సన్ అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు జి. సావిత్రి అంగన్వాడీలో వర్కర్లు హెల్పర్లు, టీచర్లు, తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దోమలకు పుట్టినిల్లు... నీటి నిల్వలే

### జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్ బుధవారం సత్తెనపల్లి పట్టణం, వెంగలరెడ్డి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14వ సచివాల యం ఏరియాలోని వివిధ ప్రాంతములలో ఇంటింటికి తిరిగి దోమలు వ్యాప్తి, దోమల వలన వచ్చే వ్యాధులు గురించి తగు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...నీటి నిల్వలు దోమలకు పుట్టినిల్లని, ఇంటిలోపల, బయటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల వలన కీటక జనిత వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ, చికెనగునా, లేదడు వాపు, బోదకాలు వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే. డ్రైడే కార్యక్రమంలో సచి వాలయం, ఆరోగ్య సిబ్బంది, శానిటరీ సిబ్బంది, మలేరియా సిబ్బంది పాల్గొని ఇంటింటికి తిరిగి దోమ లు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పిం చాలని, ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని తెలి యజేశారు. ఈ కార్యక్రమములో సత్తెనపల్లి మలేరి యా సబ్- యూనిట్ అధికారి బి.పి.చంద్ర శేఖర్, సూపర్వైజర్లు బి రోశయ్య, వై రాజేష్ పాల్, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సెక్రటరీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ నిత్యం వందలాదిమంది పేదల ఆకలి తీరుస్తోంది. మన ఊరు మన రాజేష్ విజయీభవా అం టూ చిలకలూరిపేట నియోజక వర్గ ప్రజానీకం నినదిస్తోంది. ఆదివారం భోజన క్యాంటీన్ వద్ద 28వ వార్డు వైఎస్సార్‌సీపీ యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభానిఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు శుభాకాంక్షలు


-మల్లెంశెట్టి లక్ష్మణరావు



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైనవైయస్ షర్మిలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెంశెట్టి లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలిపారు. పిడుగురాళ్ళ పట్టణంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఏపీ పిసిసి చీఫ్ గా వైఎస్ షర్మిల నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. గురజాల నియోజక వర్గం తరపున అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. వైయస్ షర్మిల ఏపీ పిసిసి చీఫ్ గా నియమితులు కావడంతో పార్టీ శ్రేణుల్లో,కాంగ్రెస్ పార్టీకి నుతనుత్తేజన్ని తీసుకువచ్చింది అన్నారు . తండ్రి కోరికైన రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా తనవంతు కృషి చేసేందుకు షర్మిల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. వైఎస్ షర్మిల నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం సాధిస్తుందనడంలో ఎలాంటి అతియోశక్తి లేదన్నారు.


# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు ముగ్గుల పోటీలు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ ముగ్గుల పోటీలు సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీకలు అని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, లయన్స్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపం ఆవరణలో సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో సంక్రాంతి మహారాణుల ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతోపాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. ముఖ్యమంత్రి జగనన్న నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొప్పురావూరి నాగేశ్వర రావు (పటేల్), రావికింది సత్యదుర్గ మణికుమార్ అధ్యక్షతన జరిగిన



ఈకార్యక్రమంలో మునిసిపల్ వైస్‌ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్‌రావు, పంగులూరి వెంగళరాయుడు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్యవైశ్య యువజనసంఘం అధ్యక్షులు తులాబంధుల మణిదీప్, శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపం సెక్రటరీ పొట్టి శ్రీరాములు, పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి,ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ మైలా రాజేష్, కౌన్సిలర్లు మస్తాన్, బేరింగ్ మౌలాలి, సాపా సైదావలి, బొంత రమణయ్య, 8వ వార్డు వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జి తాళ్ల అంజిరెడ్డి, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, ఆలపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




# జీవి ఆంజనేయులు ఆదేశాలతో వైసీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన టిడిపి నాయకులు

## పక్కా పథకం ప్రకారం దాడిచేసి హత్యయత్నానికి పాల్పడిన జీవి ఆంజనేయులు అనుచరులు

వినుకొండ మేజర్‌న్యూస్: దాడిలో గాయపడిన వారిని వినుకొండ ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , అనంతరం మీడియతో మాట్లాడుతూ, ఓటమి భయంతో జీవి ఆంజనేయులు గొడవలకు పాల్పడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. నీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అమాయకపు పిల్లల జీవితాలు నాశనం చేస్తున్నారని అన్నారు. పక్కా ప్రణాళిక ప్రకారమే ఆసిఫ్ అనే వ్యక్తికి ఫోన్ చేసి పిలిపించి చంపడానికి ప్రయత్నించారు, నిన్ను, మీ ఖాన్ వెంట తిరిగే ప్రతి ఒక్కరిని ఇలాగే కొట్టి చంపేస్తాం అంటూ బెదిరించారు.

అతను వారి నుండి తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డాడు. తరువాత అసిఫ్ అనే వ్యక్తి కచ్చితంగా ఖాన్ దగ్గరకే వెళ్తాడని తెలుసుకొని, అతని అనుచరులు ఆసిఫ్ దగ్గరకు వచ్చే సమయం చూసి పక్కా ప్రణాళికతో పి ఎస్ ఖాన్ ఎక్కడ ఉన్నాడో తెలుసుకొని అతనిని చంపాలనే ఉద్దేశంతో కర్రలు రాడ్లు కత్తులు వంటి మారణాయుదాలతో ఖాన్ పై కూడా దాడికి పాల్పడి ఖాన్‌ని గాయపరిచారు.ఇది అంత పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిందని, దెబ్బలతో హాస్పిటల్ లో ఉన్న ఆసిఫ్ అనే వ్యక్తికి ఫోన్ చేసి మరీ బెదిరిస్తున్నారని, ఈవిధంగా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐ ని కోరారు.అదే విధంగా ఖాన్ జోలికి గాని మా పార్టీ కార్యకర్తలకు జోలికి గాని వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఇవన్నీ చంద్రబాబు నాయుడు, లోకేష్ కుట్రలో భాగమేనని అన్నారు. ఎన్ని ఎక్కువ కేసులు పెట్టించుకుంటే అంత పెద్ద నామినేట్ పదవి ఇస్తానని వాళ్ళ కార్యకర్తలను రెచ్చగొట్టి గ్రామీణ ప్రాంతాలలో అలజడులు సృష్టిస్తున్నారని అన్నారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లో గొడవలు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనేదే ప్రధాన ఉద్దేశంగా తెలుగుదేశం పార్టీ వారు చేస్తున్న పనులని వాటికి నిదర్శనాలే ఇవి అని అన్నారు.

అలాగే ఈ వినుకొండ నియోజకవర్గంలో కూడా ముస్లిం మైనార్టీ సోదరులు వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటున్నారని, వారి మధ్య ఎలాగైనా గొడవలు పెట్టాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలు చేస్తున్నారని తెలిపారు., వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ఉండాలని, ఎక్కడైనా కూడా తెలుగుదేశంపార్టీ వారు రెచ్చగొట్టే విధంగా వారి వైఖరి ఉంటుందని, మీరు ఎక్కడా కూడా గొడవలకు పోవద్దని, కార్యకర్తలు అందరూ సహనం పాటించాలని కోరారు.

# మైనర్ బాలికపై అత్యాచారం...?

## ఉపాధ్యాయుడే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గ్రామస్తులు ఆరోపణ

## బ్రాహ్మణపల్లి హైవేపై బాధితులతో గ్రామస్తులు ఆందోళన

పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ లేనప్పటికీ అదే పాఠశాలలో జనవరి 8వ తేదీ నుండి విద్యను చెప్తున్న వైనం.. పిడుగురాళ్ల మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఘటన.. ముక్కు పచ్చలారని 8 ఏళ్ల మైనర్ బాలికపై ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు అత్యాచారానికి ఓడి కట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే బాధితురాలు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తనకు బాగా జలుబు చేసిందని ఆ ఉపాధ్యాయునికి చెప్పగా నా ఉపాధ్యాయుడు తన వద్ద జలుబు ఇంజక్షన్లు ఉన్నాయని మాయమాటలు చెప్పి కారులో అదే గ్రామంలోని ఉపాధ్యాయుడు ఉండే ఇంటికి తీసుకువెళ్లి ఒక గదిలో వి వస్త్రను చేసి అత్యాచారం చేసినట్టు బాధితురాలు తెలిపింది గత కొన్ని రోజులుగా ఈ సంఘటన జరిగిన



నేపథ్యంలో బాధితురాలికి మలవిసర్జన సరిగా రాకపోవడంతో అనారోగ్య సమస్యలు ఏమైనా తలత్యాయేమోనని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యులు బాధితురాలని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించడంతో గుంటూరు జనరల్ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అయితే బాధితురాలి ఆరోగ్య సమస్యను పరిశీలించిన వైద్యులు బాలికపై అత్యాచారం జరిగినట్లు గ్రహించినట్లు ఈ విషయాన్ని బాలిక బంధువులకు చెప్పినట్లు తెలిసింది. అయితే అత్యాచారానికి ఒడిగట్టిన ఉపాధ్యాయుడు మూడు రోజులపాటు బాలికను తన సొంత కారులో ఇంటికి తీసుకువెళ్లి అత్యాచారం చేసినట్లు బాలిక తెలిపింది. ఈ సంఘటనలో అదే పాఠశాలలో విద్యనభ్యసించే మరో బాలుడు కూడా ఉన్నాడని ఆ బాలుడు ఉపాధ్యాయునికే సహకరించినట్లు బాధిత బాలిక ఆరోపించింది. తనపై జరిగిన అత్యాచార విషయాన్ని వేరే ఎవరికైనా చెప్తే చంపేస్తానని ఆ ఉపాధ్యాయుడు తనను బెదిరించినట్లు బాధితురాలు పేర్కొంది. ఈ విషయంపై ఇప్పటికే విద్యాశాఖ అధికారుల దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. పట్టణ పోలీసులు నిందితుడును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం, బాధితురాలు మైనర్ కావడం వల్ల, దిశా డిఎస్పి ఆధీనంలో కేసు నడుస్తున్నందున పూర్తి సమాచారము తెలియాల్సి ఉంది అని స్థానిక పోలీసులు తెలిపారు. పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో జరిగిన మైనర్ బాలిక సంఘటనపై ఈరోజు ప్రస్తుతం బ్రాహ్మణపల్లి హైవే వద్ద బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున రోడ్డుపై బేటాయించడంతో పెద్ద సంఖ్యలో మాచర్ల, హైదరాబాద్, మాచవరం మండలం, పిడుగురాళ్ల, గుంటూరు వైపు వెళ్లే వాహనాలు బారులు తీరాయి.... దీనిపై పిడుగురాళ్ల పోలీసులు ధర్నాను ఆపే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued from last week..)

## Phobias & Manias

| PHOBIAS | FEAR OF |
|---|---|
| ■ Homophobia | monotony |
| ■ Hoplophobia | firearms |
| ■ Hydrargyophobia | mercurial medi -cines |
| ■ Hydrophobia | water or of rabies |
| ■ Hydrophobophobia | rabies |
| ■ Hyelophobia | glass |
| ■ Hygrophobia | liquids or moisture |
| ■ Hylephobia | materialism |
| ■ Hylophobia | forests |
| ■ Hypengyophobia or Hypegiaphobia | responsibility |
| ■ Hypnophobia | sleep |
| ■ Hypsiphobia | height |
| ■ Iatrophobia | going to the doctor |
| ■ Ichthyophobia | fish |
| ■ Ideophobia | ideas |
| ■ Illyngophobia | vertigo |
| ■ Iophobia | poison |
| ■ Insect phobia | insects |
| ■ Isolophobia | solitude |
| ■ Isopterophobia | termites |
| ■ Ithyphallophobia | erect penis |
| ■ Japanophobia | Japanese |
| ■ Judeophobia | Jews |
| ■ Kainolophobia or | |
| ■ Kainophobia- | novelty |
| ■ Kakorrhaphiophobia | failure or defeat |
| ■ Katagelophobia | ridicule |
| ■ Kathisophobia | sitting down |
| ■ Kenophobia- | voids or empty spaces |
| ■ Keraunophobia | thunder and light ning |
| ■ Kinesophobia | movement or motion |
| ■ Kleptophobia | stealing |
| ■ Kolpophobia | female gentials |
| ■ Kopophobia | fatigue |
| ■ Koniophobia | dust (Amathophobia) |
| ■ Kosmikophobia | cosmic phenome non |
| ■ Kymophobia | waves(Cymophobia) |
| ■ Kynophobia | rabies |
| ■ Kyphophobia | stooping |
| ■ Lachanophobia- | vegetables |
| ■ Laliophobia or Lalophobia | speaking |
| ■ Leprophobia or Lepraphobia | leprosy |
| ■ Leukophobia | the color white |
| ■ Levophobia | things to the left side of the body |
| ■ Ligyrophobia | loud noises |
| ■ Lilapsophobia | tornadoes and hurri canes |
| ■ Limnophobia | lakes |
| ■ Linonophobia | string |
| ■ Liticaphobia | lawsuits |
| ■ Lockiophobia | childbirth |
| ■ Logizomechanophobia | computers |
| ■ Logophobia | words |
| ■ Luiphobia | syphillis |
| ■ Lutraphobia | otters |
| ■ Gephysrophobia- | crossing bridges |
| ■ Germanophobia | Germany or German culture |
| ■ Gerascophobia | growing old |
| ■ Gerontophobia | old people or of grow ing old |
| ■ Geumophobia | taste |
| ■ Glossophobia | speaking in pub lic |
| ■ Gnosiophobia | knowledge |
| ■ Graphophobia | handwriting |
| ■ Gymnophobia | nudity |
| ■ Gynophobia | women |
| ■ Hadephobia | hell |
| ■ Hagiophobia | saints or holy things |
| ■ Hamartophobia | sinning |
| ■ Haptephobia | touching/being touched |
| ■ Harpaxophobia | robbers/being robbed |
| ■ Hedonophobia | feeling pleasure |
| ■ Hierophobia | holy people, sacred objects |
| ■ Heliophobia- | the sun |
| ■ Hellenologophobia | complex scientific terminology |
| ■ Helminthophobia | being infested with worms |
| ■ Hemaphobia | blood |
| ■ Hematophobia | blood |
| ■ Heresyphobia | heresy |
| ■ Hereiophobia | challenges to official doctrine. |
| ■ Herpetophobia | reptiles / crawly things |

## ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర - ప్రాక్టీస్ ప్రశ్నలు

1. సహాయ నిరాకరణోద్యమం సందర్భంగా చీరాల-పేరాల వనవాసం అనే గ్రంధాన్ని రచించింది?
   1. పిసుపాటి మహేశ్వరం
   2. పిసుపాటి నారాయణశాస్త్రి
   3. పిసుపాటి వెంకన్న శాస్త్రి
   4. పిసుపాటి సత్యనారాయణ శాస్త్రి
2. ఆచంట లక్ష్మి రుక్మిణీపతి ఒక
   1. సహాయ నిరాకరణోద్యమ కాలంలో గాంధి శిష్యురాలిగా మారిన ఒక ఎస్.ఆర్.ఐ.
   2. ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా జైలు శిక్షను అనుభవించిన మొదట తెలుగు మహిళ
   3. కాకినాడ బీచ్‌లో ఉప్పు సత్యాగ్రహ నాయకురాలు
   4. తన వస్త్రాలను తగులపెట్టి ఖద్దరు వస్త్రాలను ధరించిన మహిళా దేశభక్తురాలు
3. ఈ క్రింది వారిలో భిన్నమయిన వారిని గుర్తించండి.
   1. గాడిచర్ల హరిసర్వోత్తమరావు
   2. చిలకమర్తి లక్ష్మినరసింహం
   3. గరిమెళ్ళ సత్యనారాయణ
   4. త్రిపురనేని రామస్వామి చౌదరి
4. క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా గుంటూరు టౌన్ హాలులో వ్యక్తి సత్యాగ్రహం చేసినది?
   1. కొండా వెంకటప్పయ్య
   2. వావిలాల గోపాలకృష్ణ
   3. గాడిచర్ల హరిసర్వోత్తమరావు
   4. ఉన్నవ లక్ష్మినారాయణ
5. సహాయ నిరాకరణోద్యమ సందర్భంగా న్యాయ వృత్తులను త్యజించిన వారెవరు?
   1. టంగుటూరి ప్రకాశం 2. న్యాపతి సుబ్బారావు
   3. ఎన్.జి. రంగా 4. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
6. అల్లూరి సీతారామరాజుకి ఇష్టమైన దైవం ఎవరు?
   1. వెంకటేశ్వరస్వామి 2. సత్యన్నారాయణ స్వామి
   3. నీలకంఠేశ్వరస్వామి 4. చెన్నకేశవస్వామి
7. లార్డ్ వెల్లింగ్టన్ ఒక
   1. ఆంగ్ల సైన్యాధికారి 2. ఆంగ్ల స్పెషల్ కమిషనర్
   3. మద్రాసు గవర్నర్ 4. ముంబాయి గవర్నర్
8. అండమాన్ నికోబార్ దీవుల్లోని సెల్యులర్ జైలులో కొన్నాళ్ళపాటు బంధింపబడిన ఆంధ్రా జాతీయోద్యమ నాయకులు ఇద్దరిని గుర్తించండి?
   1. టంగుటూరి ప్రకాశం, భోగరాజు పట్టాభి సీతారామయ్య
   2. గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ప్రతివాద భయంకరాచార్య
   3. అయ్యదేవర కాళేశ్వరరావు, న్యాపతి సుబ్బారావు
   4. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, మునగాల రాజా
9. ఆంధ్రదేశంలో వెలువడిన మొట్టమొదటి కమ్యూనిస్టు పత్రిక ఏది?
   1. ఉదయిని 2. కాంగ్రేసు
   3. నవశక్తి 4. చిత్రగుప్త
10. బాస్టియన్ ఒక
    1. తహసిల్దార్ 2. సర్వే జనరల్
    3. ఇంజనీయర్ 4. స్పెషల్ కమిషనర్
11. 1923లో అల్లూరి సీతారామరాజును పట్టుకోవడానికి ఆంగ్లేయులు పంపిన అతిప్రాచీన భారతీయ సైనిక బలగం ఏది?
    1. రాష్ట్రీయ రైఫిల్స్ 2. ఒరిస్సా రైఫిల్స్
    3. అస్సాం రైఫిల్స్ 4. కోరమాండల్ రైఫిల్స్
12. భారతీయ స్వరాజ్‌పార్టీకి అనుబంధంగా ఆంధ్రాస్వరాజ్ పార్టీ 1923 ఏప్రిల్ 18న ఏర్పడింది. దీని తొలి సమావేశానికి అధ్యక్షుడు ఎవరు?
    1. కె.వి.ఆర్.స్వామి 2. ఉన్నవ లక్ష్మీ నారాయణ
    3. వేమవరపు రామదాసు పంతులు
    4. రామదాసు నాయుడు
13. 1928లో సర్ జాన్ సైమన్ కమిషన్ ఆంధ్రాలో పర్యటించినపుడు, ఏ రైల్వే స్టేషన్‌లో కాకినాడ మహిళల వ్యతిరేక ప్రదర్శన ఉద్రిక్తంగా మారింది?
    1. రాజమండ్రి 2. సామర్లకోట
    3. నవడూరు 4. ఎమ్. పోలవరం
14. 1929 ఏప్రిల్ ఆరు నుండి మే 21 వరకు గాంధీజీ ఆంధ్రాలోని అనేక జిల్లాల్లో పర్యటించాడు. కాగా గాంధీ పర్యటన ప్రధానోద్దేశం ఏమిటి?




    1. హరిజన బిక్ష కార్యక్రమం
    2. తిలక్ స్వరాజ్యానికి నిధికి విరాళాల వసూలు
    3. హిందూ-ముస్లిం ఐక్యతాపర్యటన
    4. ఖద్దరు నిధి వసూలు కోసం
15. శాసనోల్లంఘన ఉద్యమ రెండో దశలో ఆంగ్లేయులు తీవ్ర నిర్బంధం చేశారు. బులుసు సాంబమూర్తి, ఒ.పి. రామస్వామి, ఖాసా సుబ్బారావుల పై భౌతిక దాడులకు పాల్పడినారు. కాగా వీరిలో ఎవరిపై జరిగిన దాడి లండన్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో చర్చకు కారణం అయింది?
    1. ఒ.పి. రామస్వామి 2. బులుసు సాంబమూర్తి
    3. ఖాసా సుబ్బారావు 4. పైవారందరూ
16. ఆంధ్రా కాంగ్రెస్ సోషలిస్టుల మొదటి మహాసభ ఫిబ్రవరి 19, 1935న తెన్నేటి విశ్వనాధం నాయకత్వంలో ఎక్కడ జరిగింది?
    1. విజయవాడ 2. గుంటూరు
    3. కాకినాడ 4. తెనాలి
17. కృషికార్ లోక్‌పార్టీని స్థాపించినది?
    1. నరేంద్రదేవ్ 2. జయప్రకాశ్‌నారాయణ్
    3. నాయకులు గోగినేని రంగ
    4. గొట్టిపాటి బ్రహ్మయ్య
18. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో జపాన్ ఆంధ్రదేశంలోని కాకినాడ, విశాఖపట్టణం తీర ప్రాంతాలపై బాంబులు వేసింది. కాగా ఈ సంఘటన జరిగిన తేదీ ఏది?
    1. 1942, ఏప్రిల్ 6 2. 1943 ఏప్రిల్ 6
    3. 1942 జూన్ 4 4. 942 జనవరి 28
19. వందేమాతర ఉద్యమ కాలంలో రష్యా మీద గెలిచిన జపాన్‌ను ప్రశంసిస్తూ 'జపనీయం' అనే నాటకాన్ని రాసినవారు?
    1. రామదాసు నాయుడు
    2. వేమవరపు రామదాసు పంతులు
    3. శ్రీరామ వీరబ్రహ్మం
    4. గాడిచర్ల హరిసర్వోత్తమరావు
20. వందేమాతర ఉద్యమ కాలంలో బిపిన్ చంద్రపాల్ మచిలీపట్నంలో పర్యటించారు. ఇందులో భాగంగా తను జాతీయ కళాశాలను స్థాపించాడు. దీని మొదటి ప్రిన్సిపల్ కొంపెల్ల హనుమంతరావు. కాగా ఇతను ఎవరు?
    1. మునగాల రాజామనువడు
    2. బొబ్బిలిరాజా కుమారుడు
    3. చల్లపల్లి దివాన్ కుమారుడు
    4. ప్రాథమికంగా కాళీపట్నం జమిందారు

**జవాబులు**

1.2 2.2 3.1 4.2 5.1 6.3 7.3
8.2 9.4 10.1 11.3 12.3 13.2 14.4
15.3 16.2 17.3 18.1 19.3 20.3

**KGH ACADEMY HYDERABAD**

# APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్ ఇంకా నలభై రోజులు...

**ఎపిపిఎస్సి గ్రూప్-2 ప్రిలిమ్స్‌కి రోజులు దగ్గర పడుతున్నాయి. జీవితంలో సరిగ్గా స్థిరపడటానికి అవకాశాలు వస్తున్నాయి. సంతోషం. గ్రూప్-2కి సీరియస్‌గా ప్రిపేరవు తున్న వారికి రోజుల విలువ బాగా తెలుసు. కనుకనే క్షణం కూడా వేస్టు చేయరు. అలానే ప్రణాళికా బద్ధంగా చదువుతారు. ఈ ప్రణాళిక వారికి జాబ్ తెచ్చిపెడుతుంది.**

బౌద్ధంలో కర్మసిద్ధాంతం అని ఉన్నది. అదేమి చెపుతుందంటే మన చర్యలకి తద్వారా వచ్చే ఫలితాలకు కారణం దేవుడు కాదు. ముమ్మాటికి మనమే. సమాజంలో ఒకరు తెలివికలవారు మరొకరు తెలివిలేని వారు అనేదానికి వారివారి చర్యలు కారణం కాదు. కర్మ వల్ల ఇది జరుగుతుంది. అయితే మనం కర్మను అధిగమించి తథాగతుని లాగా మన తలరాతలు మార్చు కోవచ్చు. దీనికి మనం అదే కర్మ సిద్ధాంతాన్ని ఫాలో అవ్వొచ్చు. అది ఇపుడు కష్టపడి చదివితే భవిష్యత్తులో జాబ్ వస్తుంది. అంటే గతం, వర్తమానం కలిసి భవిష్యత్తుని నిర్ణయిస్తాయి. ఇపుడు మనం కష్టపడి చదవకపోతే భవిష్యత్‌లో జాబ్ రాదు.

ఇంకా గ్రూప్-2 ప్రిలిమ్స్‌కి రమారమి నలభై రోజులున్నది. ఈ నలభై రోజుల్లో మీరు చేయవలసినది ఫిబ్రవరి 7 వరకు మనం యూట్యూబ్‌లో ఇచ్చిన ప్లాన్ ప్రకారం చదవండి. మిగిలిన 8 రోజులు కరంట్ అఫైర్స్ చూసుకోండి. తరువాత మోడల్ టెస్టులు ప్రాక్టీస్ చేయండి. ఒకవారం పాటు జాగర్తగా సబ్జెక్టుల థీమ్‌ని ఒడిసిపట్టండి. **మీరు సాల్వ్ చేసే గ్రాండ్ టెస్టు లలో కొన్ని ప్రశ్నలకు జవాబులు తెలియకపోయినా అస్సలు కంగారు పడవద్దు. ఏమీ కాదు.** అసలు చోట మీరు బాగానే జవాబులు గుర్తిస్తారు. ఇది నిజం. అను భవంతో చెబుతున్న మాట. ఇంకోటి, ఇపుడు మీవద్ద గల పుస్తకాలను మాత్రమే చదవండి. కోచింగ్‌కి వెళ్ళినపుడు అక్కడ సార్‌లు చెప్పేది తీక్షణంగా వినండి. జాగర్తగా అర్థం చేసుకోండి. ఎంతగా అంటే ప్రతి పిన్ పాయింట్‌తో సహా.


ఈ మధ్య స్టడీ హాళ్ళ కల్చర్ పెరిగింది. అలానే గూగుల్ వినియోగం పెరిగింది. స్టడీహాళ్ళలో ఫ్యాషన్ కొరకు కాక ప్యాషన్‌తో చదవండి. ఎక్కువగా మాట్లాడకండి. మౌనముని లాగా ఉండండి. ఈలోగా మీకు నేను హిస్టరీలో ఒక అండర్ స్టాండింగ్ ప్రశ్న వేస్తాను. **'బౌద్ధంలో బుద్ధుడి జీవితచరిత్రపై అనేక బయోగ్రఫీలు వచ్చాయి. కాగా ఈ క్రింది వానిలో బుద్ధుడి జీవిత చరిత్రను అతను పుట్టినప్పటి నుండి ధర్మ చక్ర పరివర్తన వరకు మాత్రమే చెప్పిన బయోగ్రఫి ఏది?** దీనికి జవాబుగా బుద్ధచరిత, విశుద్ధమగ్గ, లలితవిస్తరం, మహావిభీషశాస్త్రం అని పెట్టారనుకోండి, జవాబు చెప్పండి? సడన్‌గా బుద్ధచరిత్ర పై దృష్టి వెళుతుంది. పేరులోనే చరిత్ర ఉంది కదా! కాని దీనికి జవాబు లలిత విస్తరం. ఇది బుద్ధుడికి చెందిన అతి ప్రాచీన జీవిత చరిత్ర. లలితవిస్తరం మహాయాన బౌద్ధానికి బైబిల్‌వంటి గ్రంథం. త్రిపీటకాలు హీనయానపు పవిత్ర గ్రంథాలు.

### టార్గెట్ 100

ఇక గ్రూప్-2 ప్రిలిమ్స్‌లోని 150 మార్కులకు గాను గట్టిగా 100 మార్కులను దాటించండి. 100 మార్కుల పైబడి టార్గెట్ చేయండి. ఈ టార్గెట్, పేపర్ స్టాండర్ పై ఆధారపడి ఉంటుంది. పేపర్ టఫ్‌గా వస్తే 80-90 కూడా టాప్ స్కోర్ అవుతుంది. పేపర్ సులువుగా వస్తే 120 పైబడి కూడా సాధించవచ్చు. ఇక్కడున్న నెగిటివ్ మార్కులను దృష్టిలో ఉంచుకొని తెలియనివి ఏదోఒకటి పెట్టి రాకుండా వదిలివేస్తే మంచిది. వాటి జోలికి వెళ్ళ వద్దు. మూడు ప్రశ్నలను మీరు తప్పుగా గుర్తిస్తే చక్కగా నీటుగా ఒకమార్కు మనకు వచ్చిన మార్కుల నుండి లెస్ అవుతుంది.

ఆ! ఏదో చదువుతున్నాం, ఆ.. ఏదో కోచింగ్‌కి వెళుతున్నాం అని ప్రిపరేషన్‌ని తేలికగా తీసుకోవద్దు. జీవితంలో కొద్దిగా సీరియస్ అవ్వండి. ఆ తర్వాత జాబ్‌తో బతికేయవచ్చు. మనం ఎదుర్కొనే చాలా సమస్య లకి ఉద్యోగం సమాధానం చెప్పగలదు. ఇపుడు మనం ప్రిలిమ్స్‌లోని హిస్టరీ సబ్జెక్టు నుండి కొన్ని నమూనా ప్రశ్నలను చూద్దాం!

**మన చర్యలకి తద్వారా వచ్చే ఫలితాలకు కారణం దేవుడు కాదు, ముమ్మాటికి మనమే...అని కర్మ సిద్ధాంతం చెబుతోంది. ఇపుడు మనం కష్టపడి చదివితే భవిష్యత్తులో జాబ్ వస్తుంది. అంటే గతం, వర్తమానం కలిసి భవిష్యత్‌ని నిర్ణయిస్తాయి. ఇంకా గ్రూప్-2 ప్రిలిమ్స్‌కి రమారమి నలభై రోజులున్నది. ఈ నలభై రోజుల్లో మీరు ప్లాన్ ప్రకారం చదవండి. రివిజన్ చేయండి. మోడల్ టెస్టులు ప్రాక్టీస్ చేయండి. ఉద్యోగాన్ని సాధించండి..!**



**ఇండియన్ హిస్టరి**

1. **బౌద్ధ మతంలోని ఆర్యసత్యాలు ఎన్ని ఉన్నాయి?** (రిమంబరింగ్ ప్రశ్న)
   ఎ. 4 బి. 6 సి. 5 డి. 8 (ఎ)

2. **బుద్ధుడు తన ప్రవచనాలలో భాగంగా వైశాలి వెళ్ళారు. అక్కడ తన తల్లి మహా ప్రజాపతి గౌతమిని బౌద్ధ సంఘంలో చేర్చుకున్నారు. ఈమె బౌద్ధంలో చేరిన మొట్టమొదటి మహిళా భిక్షుణి అయింది. ఇలా మహా ప్రజాపతి గౌతమిని బౌద్ధ సంఘంలో చేర్చినది, బుద్ధుడి ప్రియశిష్యుడు ఆనందుడు. ఈ పేరాలో బుద్ధుడికి, అతని తల్లికి మధ్య జరిగిన చర్చ సారాంశం ఏది?** (ఇది అండర్ స్టాండింగ్ ప్రశ్న)
   ఎ. వివాహం అయిన వారిని బౌద్ధ సంఘంలో చేర్చుకోవాలా? వద్దా? అనేది
   బి. మహిళలను బౌద్ధ సంఘాలలో చేర్చుకోవాలా? వద్దా? అనేది
   సి. కర్మ ఉందా లేదా అనే అంశంపై చర్చ
   డి. ఈ సృష్టికి కారణం భగవంతుడు అవునా-కాదా? అనే చర్చ.
   పై నాలుగింటిలో ఎన్ని నిజమయినవి?
   ఎ. మూడు స్టేట్‌మెంటులు నిజం అయినవి
   బి. నాలుగూ స్టేట్‌మెంటులు నిజం అయినవి
   సి. కేవలం రెండు స్టేట్‌మెంట్‌లు నిజం
   డి. ఒక్క స్టేట్‌మెంట్ మాత్రమే నిజం (సి)

3. **కార్యాచరణ సంబంధ ప్రశ్న**
   ఎ. అశోకుడు రాజ్య సరిహద్దులు నేపాల్ మరియు ఆఫ్గనిస్తాన్ మరియు బరిస్సా కళింగ వరకు ఉన్నాయి.
   బి.అశోకుడి శాసనాలు ఖరోష్టి లిపిలోను, గ్రీకు లిపిలోను, ద్రవిడ సింధు లిపిలోనూ, అరమైని లిపిలోనూ, బ్రాహ్మి లిపిలోనూ లభించాయి. ఈ శాసనాల వల్ల అశోకుడి రాజ్య సరిహద్దులు మనకు తెలిసాయి.
   1. ఎ నిజం కాది, బి నిజం
   2. బి నిజం కాదు. ఎ నిజం
   3. బి కి సరైన వివరణ ఎ
   4. ఎ కి బి సరైన వివరణ కాదు. (3)

4. **అక్బర్ దీన్-ఇ-ఇలాహి మతం 1582లో పెట్టడానికి కారణాల్లో నిజం అయిన అంశం** (అప్లికేషన్ ప్రశ్న)
   ఎ. మత సామరస్యం ద్వారా భారత దేశాన్ని జాతీయవాదం వైపు తీసుకెళ్ళడం
   బి. అన్ని మతాల సారం ఒక్కటే అని చాటి చెప్పడం
   సి. విశ్వశాంతి సాధన కొరకు
   డి. రాజపుత్రులతో వైవాహిక సంబంధాలను మరింతగా మెరుగుపరచుకోవటానికి
   1. ఎ,బి,సి,డి నాలుగూ నిజం
   2. ఎ,బి,సి మాత్రమే నిజం
   3. డి మాత్రమే నిజం
   4. ఎ మరియు బి నిజం (2)

5. **ఆర్యుల కాలంనాటి దశరాజ గణ యుద్ధంలో ఇంద్ర, శాంభరుడుల పాత్ర ఏమిటి?** (అండర్‌స్టాండింగ్ ప్రశ్న)
   1. మిత్రులు 2. శత్రువులు
   3. సోదరులు 4. ఇవి ఏవీ కాదు (2)

6. **అశోకుని శాసనాలకి సంబంధించిన వానిలో భిన్నమయిన దానిని గుర్తించండి.** (అండర్‌స్టాండింగ్ ప్రశ్న)
   1. పాళి 2. ప్రాకృతం
   3. బ్రాహ్మి 4. సంస్కృతం (3)
   దీనికి మీరు సంస్కృతం జవాబు గుర్తించకూడదు. ఈ ప్రశ్నకు చెందిన ఆప్షన్స్‌లో మూడు భాషలు. ఒకటి లిపి. భాష వేరు, లిపి వేరు. కనుక ఆన్సర్ బ్రహ్మి. ఇది లిపి, భాష కాదు.

7. **శివాజీ కాలంనాటి 'షీబార్' అంటే ఏమిటి?** (రిమంబరింగ్ ప్రశ్న).
   1. సైనిక విన్యాసం 2. నాణెం పేరు
   3. యుద్ధనౌక పేరు
   4. శివాజీ సైన్యంలోని మహిళాదళం (3)

8. **ఈ క్రింది వానిలో ఒకటి నాణం కాదు.** (అండర్‌స్టాండింగ్ ప్రశ్న)
   1. షాడో 2. కృషాల
   3. నిష్క 4. తుల్యమేయ (4)

9. **బుద్ధుడు అనే పదానికి సరైన అర్థం ఏమిటి?** (రిమంబరింగ్ ప్రశ్న)
   1. విద్వత్తు కలిగిన వాడు 2. సత్యమునే పలికేవాడు
   3. సంసారం త్యజించినవాడు
   4. భవబంధనాలను వదిలేసినవాడు (1)

10. **ఫిరోజ్‌షా తుగ్లక్ అశోకుడికి చెందిన ఏ శాసనాన్ని ఢిల్లీకి తరలించాడు.** (రిమంబరింగ్ ప్రశ్న)
    1. అలహాబాద్ కోసం 2. ఖాల్సీ శాసనం
    3. నిట్టూరు శాసనం 4. తోప్రా శాసనం (4)

11. **మౌర్యుల కాలంనాటి ప్రాదేశికాలు (ప్రావిన్సెస్) - వాటి రాజధానులకు కల సరియగు జతను గుర్తించండి.**
    ఎ. ఉత్తరాపథం 1. ఉజ్జయిని
    బి. అవంతి రాష్ట్రం 2. సువర్ణగిరి
    సి. దక్షిణాపథం 3. తోసలి
    డి. ప్రాచన 4. పాటలీపుత్రం
    ఇ. మధ్యభారత్ 5. తక్షశిల
    1. ఎ-2, బి-4,సి-3,డి-1,ఇ-5
    2. ఎ-3, బి-4,సి-2,డి-5,ఇ-1
    3. ఎ-1, బి-3,సి-4,డి-2,ఇ-5
    4. ఎ-5, బి-1,సి-2,డి-3,ఇ-4 (4)

12. **స్థూపం అనే పదాన్ని మొట్టమొదటిగా ఉపయోగించిన సాహిత్యం ఏది?** (రిమంబరింగ్ ప్రశ్న)
    1. అర్థ శాస్త్రం 2. ఋగ్వేదం
    3. జాతకకథ 4. అష్టాధ్యాయి (2)

13. **చోళుల కాలంలో 'కుర్రం' అనగా** (అండర్‌స్టాండింగ్)
    ఎ. అశ్విదళ సమూహం బి. ఒక పరిపాలనాశాఖ
    సి. రైతుల సముదాయం
    డి. కొన్ని గ్రామాల సముదాయం (4)

14. **చోళుల కాలంలో యుద్ధనౌకలు, వాటి విన్యాసాలు జతలను గమనించండి**
    ఎ. ధరణి 1. యుద్ధ నౌకలకు చుట్టూతా రక్షణగా నిలిచే నౌక
    బి. లూలా 2. శత్రువుల నౌకలను ఆయుధాలతో ధ్వంసం చేసేది
    సి. వజ్ర 3. బహుళ టార్గెట్‌లను ఛేదించే యుద్ధనౌక
    డి. త్రిసదై 4. శత్రువులపై ఆకస్మికంగా విరుచుకుపడే యుద్ధనౌక
    ఇ. అక్రమంధం 5. తెరచాపతో కూడిన అతిపెద్ద రాజ యుద్ధనౌకలు
    సరియగు జవాబును గుర్తించండి
    1. ఎ-2,బి-1,సి-4,డి-3,ఇ-5
    2. ఎ-1,బి-2,సి-3,డి-4,ఇ-5
    3. ఎ-5,బి-4,సి-3,డి-2,ఇ-1
    4. ఎ-4,బి-3,సి-1,డి-2,ఇ-5 (1)

15. **భారతదేశంలో హత్యకు గురయిన (అండమాన్ నికో బార్ దీవుల్లో) ఏకైక వైస్రాయి ఎవరు?** (రిమంబర్ ప్రశ్న)
    ఎ. లార్డ్ లిట్టన్ బి. లార్డ్ మోయో
    సి. లార్డ్ లాన్స్‌డౌన్ డి. లార్డ్ నార్త్ బ్రూక్ (బి)


16. **1858 భారతప్రభుత్వ చట్టం (లేదా) బెటర్‌మెంట్ యాక్ట్ ఆఫ్ ఇండియా సమయంలో మనదేశాన్ని పాలిస్తున్నది?** (రిమంబర్ ప్రశ్న) (బి)
    ఎ. ఈస్టిండియా కంపెనీ బి. రాణి ప్రత్యక్ష పాలన
    సి. కంపెనీ డైరెక్టర్లు డి. గవర్నర్ జనరల్ పాలన

17. **సైమన్ కమిషన్‌ని భారతీయులు పెద్దఎత్తున వ్యతిరేకించడానికి కారణం** (అండర్‌స్టాండింగ్)
    ఎ. దీనివల్ల భారతీయుల పౌరహక్కులు నశిస్తాయి.
    బి. దీనివల్ల భారతదేశం విభజింపబడుతుంది.
    సి. భారతీయ ప్రతినిధులెవ్వరూ కమిషన్‌లో లేరు.
    డి. జాతీయవాదాన్ని బలహీనం చేస్తుంది. (సి)

18. **భారతదేశానికి మొదటిగా వచ్చి, చివరగా వెళ్ళిన యూరోపియన్స్ ఎవరు?** (రిమంబరింగ్) (బి)
    ఎ. డచ్ బి. పోర్చుగీసు
    సి. ఫ్రెంచ్ డి. డేన్స్

19. **'ఎట్ ది ఫీట్ ఆఫ్ మహాత్మాగాంధీ' పుస్తక రచయిత ?** (రిమంబరింగ్)
    ఎ. జాన్ రస్కిన్ బి. బాబూ రాజేంద్రప్రసాద్
    సి. వినోబాచారి డి. జయప్రకాష్ నారాయణ్ (బి)

20. **మొట్టమొదటి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఆధునిక భారతదేశంలో ఏర్పాటు చేసినది?** (రిమంబరింగ్)
    ఎ. రాణి అహల్యాదేవి
    బి. ఈశ్వరచంద్ర విద్యాసాగర్
    సి. తోకూర్ రాణి
    డి. డి.కె. కార్వే (డి)



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే రౌడీ షీట్స్ నమోదు చేస్తాం:సిఐ

### అనుచరగణాన్ని వెంటేసుకుని పట్టణంలో తమ జులుం చూపించాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు

### నాలుగు పికెట్లతో పట్టణంలో పోలీస్ బందోబస్తు



వినుకొండ మేజర్‌న్యూస్:

పట్టణంలో మంగళవారం సాయంత్రం టిడిపి - వైసిపి వర్గాల మధ్య ఘర్షణ జరిగి పలువురికి గాయాలు అయ్యాయి.ఈ సంఘటన పై పట్టణ సిఐ సాంబశివరావు మాట్లాడుతూ పట్టణంలో లా & అర్డర్ కు ఏవరైనా ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చోటా నాయకులు కొందరు తమ వెంట పది, ఇరవై మందిని వెంటేసుకుని జులుం చూపించాలని ప్రయత్నిస్తె లాఠిలకు పని చేప్పాల్సి వస్తుందని అన్నారు.శాంతి భద్రతలకు ఏవరైనా ఆటంకం కలిగిస్తే వారిపై కేసులు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు... ప్రతి ఒక్కరూ సామరస్య వాతావరణంలో స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ, డియస్పి ఆదేశాలతో ముందస్తు చర్యల్లో భాగంగా నాలుగు ప్రాంతాల్లో పోలిస్ పికెట్ ఏర్పాటు చేసామని సిఐ తెలిపారు.

## నందమూరి బసవ తారక రామారావు సేవ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

సత్తెనపల్లి పట్టణంలోని మాజీ మంత్రి కన్నా లక్ష్మి నారాయణ క్యాంపు ఆఫీస్‌లో "నందమూరి బసవ తారక రామారావు సేవట్రస్ట్" క్యాలెండర్ను కన్నా లక్ష్మి నారాయణ చేతుల మీదగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధులు పూజల వెంకట కోటయ్య, దివ్వెల శ్రీనివాసరావు, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, మాజీ అధ్యక్షులు అంచుల నరసింహారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మక్కపాటి రామచంద్ర రావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు మన్నవ శారద, ప్రముఖ పారిశ్రామికవేత్త దరువూరి నాగేశ్వరావు, నాయకులు ఎల్ రవి, మన్నవ వెంకట్రావు, కట్ట రమేష్, ఏలియా జొరిగే శ్రీనివాసరావు, కొండలు, షేర్ అలీ,పట్టాభి రామయ్య, దీపక్ బాబు, శ్రీహరి, రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న టిడిపి నాయకులను పరామర్శించిన లీలావతి

వినుకొండ మేజర్‌న్యూస్:



పట్టణంలోని పెద్ద మసీదు వద్ద వైసిపి దుండగులు మారణాయుధాలతో దుర్మార్గంగా టిడిపి నాయకులపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దాడిలో తీవ్రంగా గాయపడిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి షమీంఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుఖాన్, బాబావలి, అక్బర్ బాషా, షఫీలను పరామర్శించిన శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి. ఆమె వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్ పాలన

### జనవరి 19న విజయవాడలో రూ.404కోట్లతో 125 అడుగులతోనిర్మించిన అంబేడ్కర్ స్మృతి వన ప్రారంభోత్సవానికి తరలిరావాలి

### నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీలకే కాదు భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశంలోని ప్రతి పౌరుడికి ఆయన దేవుడేనని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ నెల 19న శుక్రవారం విజయవాడలో అంబేద్కర్ స్మృతి వనం, 125 అడుగుల కాంస్య విగ్రహం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని బ్యాంకు కాలనీలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సన్నద్ధత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజలకు ఏ విధమైన పరిపాలన అందాలని ఆశించారో.. నేడు సీఎం జగన్ సరిగ్గా అదే బాటలో నడుస్తూ ఆమహనీయుని ఆశయాలు నిలబెడుతున్నారన్నారు.

**లోటు బడ్జెట్ లోనూ సంక్షేమ విప్లవం**

ఏపీలో లోటు బడ్జెట్‌లోనూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని రాజేష్ నాయుడు చెప్పారు. రాయలసీమ నుండి మొదలుకొని ఉత్తరాంధ్ర జిల్లాల వరకు ఎన్నో నూతన పరిశ్రమలు స్థాపించి లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత సీఎం జగనన్నదేనని అన్నారు. అవ్వాతాతలు, వికలాంగులు, ఒంటరి మహిళలకు నేడు పెన్షన్లు అర్హతే ప్రామాణికంగా జరుగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వంలో పెన్షన్ల పరిస్థితి అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పార్టీలు, కులం, మతం చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. అన్నిరకాల ధృవపత్రాలకు నేడు ఆఫీసులు చుట్టూ తిరిగే పరిస్థితి లేదని.. ఏపీలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మారుబోయిన నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జడ్పిటిసి లు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్ రావు, చిలకలూరిపేట ఎంపీపీ దేవినేని శంకరరావు, యడ్లపాడు ఎంపీపీ పిడతలల ఝాన్సీ సాగర్, పట్టణ వైఎస్ఆర్ సీపీ పట్టణ క్లస్టర్-1, క్లస్టర్-2 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, చిలకలూరిపేట మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గుత్తా వేములయ్య, యడ్లపాడు మండల అధ్యక్షులు ఘంటా శంకర్, నాదెండ్ల మండల అధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ దరియావలి, పంగులూరి వెంగళరాయుడు, బందెల శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, అల్లడి ఆదిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాలకోటి నాయక్, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, గణపవరం సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మైలా రాజేష్, అల్లడి రవికుమార్, కొచ్చర్ల కిషోర్, యడ్ల సురేష్, పిల్లి సాగర్, పందుల బుల్లబ్బాయి, జోజిబాబు, చప్పిడి బాలస్వామి, విష్ణునాయక్, తాళ్ల అంజిరెడ్డి, నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు కురుకుంట్ల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు గుంజి వీరాంజనేయులు, యాదాల సుజాత, అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, పోపూరి వింధ్యారాణి, గద్దె కోటేశ్వరరావు, గాలి బుచ్చయ్య, కౌన్సిలర్స్ తులం సుధాకర్, షేక్ ఆదంవలి, కాటా వెంకటేశ్వర్లు పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ హోదాలలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీకి మద్దతు ప్రకటించిన ఐటి ఉద్యోగులు




వినుకొండ మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ను వినుకొండ నూజెండ్ల మండలాలకు చెందిన 120 మంది ఐటి ఉద్యోగులు అయినవోలు గ్రామానికి చెందిన చెన్ను రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ పార వెంకట లక్ష్మయ్య తో కలసి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికారు. పల్నాడు ప్రాంతానికి చెందిన డాక్టర్ వెంకట లక్ష్మయ్య గారికి నరసరావుపేట పార్లమెంట్ టికెట్ వచ్చే విధంగా పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును ఒప్పించాలని జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు కు ఐటి ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఎంతో మందిని సివిల్ సర్వీస్ అధికారులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ఉద్యోగాలు వచ్చే విధంగా తీర్చి దిద్దిన అనుభవం, శక్తి సామర్థ్యాలు తెలుగుదేశం పార్టీకి ఎంతో అవసరం అని ఐటి ఉద్యోగులు తెలియజేశారు . వినుకొండ ప్రాంతానికి చెందిన డాక్టర్ పార వెంకట లక్ష్మయ్యకు నరసరావుపేట ఎంపీ స్థానాన్ని కేటాయించాలని లక్ష్మయ్య సమక్షంలో తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేస్తానని ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పాలనలో పారిశుద్ధ్య కార్మికులు మొదలుకొని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కష్టనష్టాలకు గురవుతున్నారు. అన్ని రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం ఏ విధంగా చేశారో ప్రజలకు వివరించి సాఫ్ట్ వేర్ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీకి రానున్న మూడు నెలల కాలంలో సహాయ సహకారాలు అందించాలని టిడిపి అధికారంలోకి వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తన ఎంపీ అభ్యర్థిత్వానికి సహకరిస్తానని హామీ ఇచ్చిన జీవీ ఆంజనేయులు కి కృతజ్ఞతలు తెలిపారు.

## దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలి

నాదెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని సాతులూరు గ్రామ తెలుగు యువత నాయకులు నర్నె వీర హనుమా మోటార్ సైకిల్‌ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. విషయం తెలుసుకున్న నాదెండ్ల మండల తెదేపా మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యన్నారాయణ వెళ్లి హనుమాకు ధైర్యం చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలాని సత్యనారాయణ కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు ఐనవోలు రాధా కృష్ణమూర్తి, బీసీ నాయకులు చిన్నకేశవులు కుంచాల, కమ్మ చిన్న శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నర్నె కోటయ్య స్వామి, మాజీ ఎంపీటీసీ నందిగం శివయ్య తదితరులు వున్నారు.

